ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 13.08.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రాణనష్టం జరగకుండా, గురుకుల పాఠశాలల్లో ఆహార నాణ్యతను మెరుగు పరిచేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - అధికారులను ఆదేశించారు.
2. గ్రామాలను పేదరిక రహితంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
3. గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.
4. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సెప్టెంబర్ 2వ వారంలోగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

---------

**HOSTELS**

రాష్ట్రంలోని గురుకుల వసతి గృహాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు సందర్శించారు. జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, పెద్దాపూర్‌లోని గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో పాటు మరో నలుగురు విద్యార్థులను ఆసుపత్రిలో

చేర్చడానికి గల కారణాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. పిల్లల తల్లిదండ్రులతో కూడా మాట్లాడారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ - విద్యార్థుల మృతి పట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతోందని, గురుకుల పాఠశాలల దుస్థితికి గత ప్రభుత్వమే కారణమన్నారు. చనిపోయిన పిల్లల తల్లిదండ్రులకు ఏదో ఒక గురుకుల పాఠశాలలో ఉపాధి కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నెలకోసారి గురుకుల పాఠశాలలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని, అదేవిధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆహారంలో నాణ్యత పెంచాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్యం పాటించాలని, ఇతర వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని కూడా ఉపముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**PN**

## RURAL DEVELOPMENT

గ్రామాలను పేదరిక రహితంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. హైదరాబాద్‌లోని గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ జాతీయ సంస్థలో అధికారులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాలకు రోడ్ల అనుసంధానం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామీణాభివృద్ధికి ఉపాధి కల్పించడమే కీలకమైన అంశమని, దేశంలోని 10 కోట్ల మంది మహిళలు తమ తమ రంగాల్లో నైపుణ్యాలు సాధించి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి కమలేష్ పాస్వా కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

**MSL**

**Seethakka**

గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఈరోజు హైదరాబాదులో రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు శ్రమించారని 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15వ తేదీన సన్మానిస్తామని ఆమె అన్నారు. ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం - పచ్చదనం' డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు.

PTC

CM

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో కలిసి దక్షిణ కొరియా రాజధాని సియోల్ నడిబొడ్డున ఉన్న ప్రముఖ జలమార్గమైన చెయోంగ్ జి చెయోన్ నదిని పరిశీలించారు. హైదరాబాద్‌లోని మూసీ నదిని - చెయోంగ్ జీ చెయాన్ - ప్రపంచ స్థాయి వాటర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడానికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు మంత్రులు ఈ పర్యటన చేస్తున్నారు. ఒకప్పుడు కలుషితమైన 11 కిలోమీటర్ల విస్తీర్ణం గల ఈ నది ఇప్పుడు అద్భుతమైన - నగర ఆకర్షణగా మారి, ప్రతి ఏటా సుమారు 19 మిలియన్ల మంది పర్యాటకులు వస్తున్నారు. వినూత్న సుందరమైన, స్థిరమైన పద్ధతులను అవలంబిస్తూ, నదీతీర అభివృద్ధికి ఈ నది ఒక నమూనాగా మారడాన్ని ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది.

**PN**

పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలంలో - తెలంగాణ మోడల్ స్కూల్ లో పిజిటి బోటనీ టీచర్ గా పని చేస్తున్న కూర సుజాతకు – స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా కూర సుజాత కరీంనగర్ లో ఆకాశవాణి ప్రతినిధి సంపత్ కుమార్ తో మాట్లాడుతూ -

...... బైట్ ....

- **పిటిసి, కరీంనగర్**

మహబూబ్ నగర్

ఢిల్లీలో జరిగే 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ కు చెందిన శశాంక్ విశ్వనాధ్ కు ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కేంద్రదీయ పాఠశాలలో చదువుతున్న తనకు ఈ అవకాశం రావడం పట్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థి శశాంక్ విశ్వనాధ్ మా ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.

విద్యార్థి ... బైట్ .... పిటిసి, మహబూబ్ నగర్

HRRR

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (HRRR) ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యమిచ్చి సెప్టెంబర్ రెండో వారం లోగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సంబందిత జిల్లా కలెక్టర్ లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై ఈ రోజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, RRR ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు

న్యాయపనరమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు కేసులపై ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

PN

**స్వదేశీ ఉద్యమం**

దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజల్లో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అవగాహన కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రోద్యమాన్ని కీలక ఘట్టంగా నిలిచిన హోమ్ రూల్ ఉద్యమం గురించి తెలుసుకుందాం...

- డెస్క్

-

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th August, 2024**

- **SDP: BSR.** **PAGE NO: 01**

**RAGGING**:
The Cyberabad Police would like to remind all students and educational institutions that ragging, in any form, is strictly prohibited both within and outside educational institutions. Telangana Prohibition of Ragging Act, 1997, ragging is a serious and punishable offence. Section 4 of the Act States that any individual who engages in or abets ragging will face imprisonment ranging from six months to ten years. The police said any student convicted and imprisoned under Section 4 of the Telangana Prohibition of Ragging Act, 1997, will be dismissed from the respective educational institution. The Cyberabad Police urged the Principals of all educational institutions to take proactive steps in preventing ragging. 09 PN